సిద్దిపేట
సంగారెడ్డి
మెదక్
శనివారం 13 సెప్టెంబర్ 2025
పేజీలు : 10




# సమాజ నిర్మాణంలో గురువు పాత్ర గొప్పది

-మంచి విద్యనిస్తే పిల్లల గుండెల్లో నిలిచిపోతారు

-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహా

-126 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు

# కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

# ప్రజలంతా వ్యక్తిగత శరీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి





ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో గుణాత్మక విద్య ప్రమాణాలు

నాణ్యమైన మెనూ

విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యమైన వసతి

ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం కాల్ సెంటర్ ఏర్పాటు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



# సీతారాం ఏచూరి ఆశయాలు కొనసాగించాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

**కొమురవెల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** సిపిఎం అఖిలభారత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలని సిపిఎం పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి పిలుపునిచ్చారు. ఏచూరి ప్రధమ వర్ధంతి సందర్భంగా కొమురవెల్లి మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయ రంగంలో ఏచూరి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని, రాజ్యాంగ మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, సమానత్వం, తరుణంలో ఆ దాడులను ఎదుర్కొనే శక్తులను ఏకతాటిపైకి తెచ్చే కృషి ఏచూరిదేనని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం విస్తరిస్తోందని, భారతదేశంలో పెరుగుతున్న కుల, మత



రాజకీయాలను ఎదుర్కొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, పుల్లంపల్లి సాయిలు, బక్కేల్లి బాలకిషన్, కర్రోళ్ల ఎల్లయ్య, ఆరుట్ల రవీందర్, ప్రశాంత్ బాబు, సార్ల యాదయ్య, తాడూరి భరత్ కుమార్, శ్రవణాచారి, కమలవ్వ, సిద్ధవ్వ, వజ్రవ్వ, కిష్టవ లక్ష్మి, ఎండి గోరిమియా, లింగంపల్లి మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మేధాశక్తి శారీరక దారుఢ్యం పెంపు..

మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి

**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** క్రీడలతో విద్యార్థులకు మేధాశక్తి పెరగడంతో పాటు శారీరక దారుఢ్యం కూడా పెంపొందుతుందని సిద్దిపేట అర్బన్ మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని వికాస్ హై స్కూల్లో శుక్రవారం ప్రవేట్ పాఠశాలల జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ క్రీడా పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ ఆడటం వలన విద్యార్థులకు మేధాశక్తి పెరగడంతో పాటు చదువులో ఓపిక ఆలోచించే స్థాయి పెరుగుతాయని అన్నారు. వికాస్ హై స్కూల్ సిబిఎస్ సి లో జిల్లాస్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇటువంటి క్రీడాపోటీలను తరచుగా నిర్వహించడం వలన విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు.



విద్యార్థులు ఇదే స్ఫూర్తితో క్రీడా పోటీలలో రాష్ట్ర, జాతీయస్థాయి వరకు ఎదగాలని సూచించారు. అనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధుమోహన్, సి బి ఎస్ సి ప్రిన్సిపల్ ఉమా, ఉపాధ్యాయులు రవి, ఏలియాస్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొగుట సిఐ పై చర్యలు తీసుకోవాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు డిబిఎఫ్ విన్నపం

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి):** కులాంతార వివాహ జంటలకు రక్షణ కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తోగుట సిఐ పై చర్య తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు విన్నవించారు. శుక్రవారం నాడు హైదరబాద్ లోని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో తోగుట సిఐ పై పిర్యాదు చేశారు. దౌల్తాబాద్ మండలం



ఇందుప్రియాల్, అనాజిపూర్ గ్రామాలకు చెందిన దళిత యువకులు కులాంతార వివాహాలు చేసుకొని రక్షణ కోసం పోలీసులను ఆశ్రయిస్తే రక్షణ కల్పించకుండా కౌన్సిలింగ్ పేరుతో జంటలను విడదీస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన చైర్మన్ సిద్దిపేట పోలీస్ కమిషనర్ కు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కళ్యూరి సంజివ్ , శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

హుస్నాబాద్ ఆర్డీవో రాంమూర్తి

**హుస్నాబాద్ సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి ):** సమాజాభివృద్ధిలో భాగంగా విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పన, దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని హుస్నాబాద్ ఆర్డీవో రామూర్తి అన్నారు. 2025 హుస్నాబాద్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు శకుంతల రెడ్డి, అరుణ, శివప్రసాద్, రాజమణి, శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి లను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తీర్చిదిద్దే నైపుణ్యం ఉపాధ్యాయులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శివయ్య, బంక చందు, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్, మండల విద్యాధికారి మనీలా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవరెడ్డి, వివిధ ఉపాధ్యాయుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా మిలాద్-ఉన్-నబి శాంతి ర్యాలీ



**సిద్దిపేట, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)** ప్రవక్త మహమ్మద్ జన్మదినం సందర్భంగా తహరీకే తహఫూజ్ సున్నియత్ జామాత్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో ఘనంగా మిలాద్–ఉన్–నబి శాంతి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్దగల ఫిర్దౌస్ మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ, మెదక్ రోడ్ మీదుగా మహాత్మా గాంధీ పార్క్ గుండా సాగి, ఇక్బాల్ మినార్ ఈద్గా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలతో ముగిసింది. ఈ సందర్భంగా మత పెద్దలు, ఉలేమాలు, ఇమామ్‌లు, ముఫ్తీ అసిఫ్, కరీం పటేల్ తదితరులు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఒక్క ఇస్లాం మతానికే కాకుండా మొత్తం మానవాళికే చివరి ప్రవక్త అని,ఆయన చూపిన మార్గంలో నడిస్తే జీవితం సుఖశాంతులతో నిండిపోతుందని,తోటి మానవుల పట్ల సద్భావన, సహనం, ఓపిక, శాంతి నిజమైన జీవన మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం సిద్దిపేట ఏసీపీ రవీందర్ మాట్లాడుతూ ర్యాలీ శాంతియుతంగా నిర్వహించారని ప్రశంసించి, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం అన్నవితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.

## పెన్షన్ దారులకు ప్రభుత్వం మొండిచేయి

- ఇప్పటికైనా పెంచకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు



**దుబ్బాక, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం పెంచుతామన్న పెన్షన్ పెంచి ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మొండిచేయి చూపిస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ అన్నారు. ఏం.ఆర్.పి.ఎస్., వి.హెచ్.పి.ఎస్., అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు దుబ్బాక మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దొమ్మాట జోగయ్య అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్నా నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే అసమర్థ ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన పెన్షన్ అందించాలని, లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, ప్రభాకర్, రాజయ్య, బీడీ కార్మికులు రమ్య, హరీఫ్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చేర్యాల మండలంలో సిపిఎం జాతీయ నేత సీతారాం ఏచూరి వర్ధంతి సభ

చేర్యాల, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): సీపీఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సభ శుక్రవారం చేర్యాల మండలం నాగపురి, శబాష్‌గూడెం గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అలుపెరుగని పోరాట యోధుడిగా ఐదు దశాబ్దాల పాటు విద్యార్థిదశ నుంచి భారత రాజకీయాల్లో విశిష్ట సేవలు అందించిన మహానేత ఏచూరి అని అన్నారు. మూడుసార్లు జాతీయ కార్యదర్శిగా, రాజ్యసభలో ప్రజాహితం కోసం గళమెత్తిన నాయకుడు. ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి, దేశ ప్రజలకు తీరని నష్టం” అని అన్నారు. అలాగే దేశంలో ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై, ఎన్నికల్లో అవినీతి, అక్రమ పద్ధతులు, నిరుద్యోగం, పేదరికం, అసమానతలకు వ్యతిరేకంగా ఏచూరి పోరాటం కొనసాగిందని పేర్కొన్నారు. ప్రజలు ఐక్యంగా ఉద్యమించినప్పుడే ఏచూరికి నిజమైన నివాళి అవుతుంది” అని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోకు




దేవేందర్ రెడ్డి, నాగపురి కనకయ్య, మోకు ఇంద్రం, ఎస్‌డీ ఇస్మాయిల్, ఆవుల చంద్రయ్య, జిడాల చంద్రయ్య, దండ్ల రమేష్, గందాల బాలు, దాసరి కనకయ్య, దండ్ల కొమురయ్య, ఎస్‌డీ మునీర్, రాజపేట జాన్, ముత్తగారి లక్ష్మయ్య, భూ లక్ష్మి ముత్తగారి శ్రీనివాస్, దేవులపల్లి కృష్ణమూర్తి, ఉల్లంపల్లి రవి, ఎలుగు రవి, బండకింది యాదగిరి, నాగపురి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే రక్ష జాగ్రత్తే జీవన భద్రత

సీజనల్ వ్యాధులపై గౌరయపల్లి గ్రామములో కళాప్రదర్శన

కొమురవెల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గౌరాయిపల్లి గ్రామములో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించే కళాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీమ్ లీడర్ పిల్లిట్ల శ్యాంసుందర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కోసం నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈగలు దోమలు పెరగకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పిలుపునిచ్చారు.




సారధి కళాకారులు పిన్నింటి రత్నం, సనువాల కనకయ్య, గెంటె హరిప్రసాద్, పన్నీరు శ్రీనివాస్, తండా బిక్షపతి, ఎల్లా సిద్ధులు, రాచపల్లి శైలజ తదితరులు పాటలతో, మాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు.

# నంగునూరి సత్యనారాయణ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న రఘునందన్ రావు

గజ్వేల్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) నంగునూరి సత్యనారాయణ సేవలు అభినందనీయమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరు సత్యనారాయణ ఇంట్లో తేనీటి విందులో పాల్గొన్న ఎంపీ రఘు నందన్ రావు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ... ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐ కేర్ వారి సౌజన్యంతో ఇటీవల అవార్డు వచ్చిన సందర్భంగా అలాగే, ప్రజాబంధు అవార్డు స్వీకరించిన సందర్భాన్ని



పురస్కరించుకొని నన్ను అభినందించడానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావుకు బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ రఘునందన్ రావు నంగునూరి సత్యనారాయణ ఇంటికి వస్తారని సమాచారం తెలుసుకున్న పలువురు ఆర్యవైశ్య నాయకులు రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వెంకట రమణ, నందన్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, అశోక్ గౌడ్, మనోహర్ యాదవ్, బిజెపి నేతలు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమం




చేర్యాల,సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి):చేర్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు ప్రతి ఒక ఉద్యోగి తల్లి పేరు మీద చెట్టు నాటి పర్యావరణాన్ని కాపాడాలనే సదుద్దేశంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. ప్రణీత,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఅందె నాని బాబు, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



మిరుదొడ్డి, సెప్టెంబర్12, ( ప్రజా జ్యోతి ) : అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే చర్యలు తప్పవని భూంపల్లి ఎస్సై హరీష్ అన్నారు. శుక్రవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న పూసుకూరి సతీష్ పై కేసు నమోదు చేసి, సుమారు 45 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మిడిదొడ్డి సివిల్ సప్లై గోదాంకి తరలించడం జరిగిందన్నారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## యూరియా దొరకక రైతుల ఇబ్బందులు

- పశువులకు దానగా మొక్కజొన్న వేసిన రైతు



దౌల్తాబాద్, సెప్టెంబర్ 12: (ప్రజా జ్యోతి): యూరియా దొరకకపోవడంతో రైతు మనస్థాపం చెంది వేసిన మొక్కజొన్న పంట చేన్లో పశువులను కట్టేశాడు. శుక్రవారం మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన రైతు బాలయ్య మొక్కజొన్న పంటను ఎలాగైనా కాపాడుకోవాలని యూరియా బస్తాల కోసం రోజు ఉదయాన్నే వెళ్లి క్యూ లైన్ లో నిలబడి చివరకు ఒక్క బస్తా కూడా దొరకకపోవడంతో, ఆవేదన చెంది వేసిన పంట చేతికి రాదని తీవ్రంగా మనస్థాపం చెంది పశువులను కట్టేశాడు . రైతులకు యూరియా అందించడంలో అధికారులు విఫలమయ్యారని ,రైతులు ఆవేదన చెందారు.

# రెచ్చగొట్టి లబ్ది పొందాలనే యోచన

-డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం

**సిద్దిపేట అర్బన్,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) :**-బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల ఉసురు తీసిందని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు .శుక్రవారం నాడు నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ సిద్దిపేట లోని గ్రంధాలయ కార్యాలయం ముందు నిరుద్యోగులతో బిఆర్ఎస్ నాయకులూ ధర్నా చేయటం సిగ్గుచేటు అన్నారు.గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి, మళ్ళీ వారే కోర్టుకువెళ్లిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదన్నారు. పది సంవత్సరాలు నోటిఫికేషన్ వేయక నిరుద్యోగుల వయోపరిమితి దాటిపోయి అనేక వందల మంది జీవితాలు దుర్భరం అయ్యా యన్నారు.అంతే కాకుండా కొంతమంది వయసు దాటినవారు ఆశతో ఎదురు చూసి నిరాశే మిగిలిందన్నారు .రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు .కొంతమంది బి ఆర్ఎస్ నాయకులు ఓర్వలేనితనంతో కావాలని గ్రూప్-1 నియామకాల్లో కోర్టు తీర్పును అడ్డం పెట్టుకొని నిరుద్యోగులతో ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు .నిరుద్యోగులు బిఆర్ఎస్ నాయకుల వలలో పడి మీ జీవితాలను నాశనం చేసుకోవదని ,వారిని నమ్మి ధర్నాలకు వెళితే ,పోలీస్ అధికారులు కేసులు పెడతారని ,ఉద్యోగంలో చేరాలంటే కేసులు ఉండొద్దన్నారు .వారిని నమ్మి జీవితాన్ని, ఉద్యోగ అర్హత కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేసారు .బిఆర్ఎస్ నాయకులూ ఎలాగో గత పది సంవత్సరాల



తెలంగాణను దోచుకున్నారని వారి జీవితం భద్రంగానే ఉందని ,మీరు వారి వలలో పడకుండా చదువు మీద ఫోకస్ చేయండి టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న రాజకీయ చదరంగంలో పడవద్దాన్నారు .గతంలో నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా కోచింగ్ ఇప్పించి ,వారికీ ఉచిత భోజనాన్నీ గ్రంధాలయం ద్వారా ఏర్పాటు చేస్తే , మాజీ మంత్రి హరీష్ రావు పెట్టించినట్లు గ్లోబల్ ప్రచారాం చేసుకున్నారని మండిపడ్డారు .ఇలాంటి చిల్లర డ్రామా రాజకీయాలు బిఆర్ఎస్ మానుకోవాలని ,లేకుంటే ప్రజలు ఆగ్రహానికి గురికావలసివస్తుందని హితువు పలికారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్యాక్స్ డైరెక్టర్ రెడ్డి ,మహేందర్ రెడ్డి ,ఫిషర్ మెన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, కల్లూరి నర్సింలు ,కోరిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష మానకపోతే ఆందోళనలు

- రేవంత్ సర్కార్‌కి గొర్రెల కాపరుల హెచ్చరిక


**సిద్దిపేట, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష మానకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి హెచ్చరించారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రివర్గంలో గొల్ల, కురుమలకు ప్రాతినిధ్యం లేకపోవడం కులపరమైన వివక్షకు నిదర్శనమని విమర్శించారు. శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ ఇకనైనా ప్రభుత్వం వివక్షా ధోరణి మానకపోతే, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ మంత్రుల సభల్లో, ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎక్కడికక్కడ నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. పశుసంవర్ధక శాఖపై ప్రత్యేక సమీక్ష జరపకపోతే తీవ్ర ఉద్యమం తప్పదని పేర్కొన్నారు. అంతేకాకుండా, గత ఇరవై ఒక నెలల్లో సన్నజీవాల సంఖ్య ఇరవై ఎనిమిది శాతం తగ్గిందని, ఇది భవిష్యత్తులో ఎరువుల కొరత, సేంద్రియ ఎరువుల కొరత, మాంసం



కొరత వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పత్రికా సమావేశంలో జిల్లా మరియు రాష్ట్రస్థాయి గొల్ల, యాదవ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, సహకార సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో జీపీఓలు నియామకం

**నంగనూరు, సెప్టెంబర్ 12: ప్రజా జ్యోతి** నంగునూరు మండలంలో 20 రెవెన్యూ గ్రామాలకు గాను 11 క్లస్టర్లను ఏర్పాటు చేసి, గ్రామ పాలన అధికారాలు లు నియామకం అయినట్లు శుక్రవారం తహసీల్దార్ సరిత తెలిపారు.ఈ నియామకల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు, సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. క్లస్టర్ల వారీగా నియమించబడిన ప్రత్యేక జిపిఓలు: కొండంరాజుపల్లి, ఖాతా: ఎన్. మమత ఘనాపూర్, అక్కనపల్లి: ఎం. శ్రీనాథ్ గట్లమల్యాల, సంతోష్ నగర్: జి. రమేష్ నంగునూరు, సిద్ధనపేట: డి. దేవరాజు ఖానాపూర్,



నాగరాజుపల్లి, అంక్సాపూర్ :ఆంజనేయులు నర్మెట్ట, మైసంపల్లి, అప్పలాయిచెరువు: ఎన్. సాయిలు ముండ్రాయి, రాజగోపాల్పేట్: ఎం. శివరాజం పాలమాకుల: పి. మమత బద్దిపడగ,దర్గాపల్లి,జేపీ తండా: జి. రమేష్ మగ్గంపూర్, రాంపూర్: ఎస్. రవీందర్ కోనాయిపల్లి, వెంకటాపూర్, తిమ్మాయిపల్లి ఈ నియామకాలతో మండలంలోని గ్రామాల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుతాయని తహసిల్దార్ సరిత తెలిపారు.ఈ జిపిఓలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తారుఅన్నారు.

## ఘనంగా ఏచూరి వర్ధంతి వేడుకలు

- దేశ రాజకీయ రంగంలో ఏచూరి లేని లోటు
- సిపిఎం మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన

**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 12,( ప్రజా జ్యోతి)** దేశ రాజకీయాల్లో సిపిఎం అఖిలభారత మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కీర్తిశేషులు ఏచూరి సీతారాం లేని లోటు కనబడుతుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సింగిరెడ్డి




నవీన అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక పట్టణంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏచూరి సీతారాం ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఏచూరి సీతారాం రాజ్యాంగ మౌలిక విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం , సామాజిక న్యాయం సమానత్వం సోషలిజంపై దాడి చేస్తున్న తరుణంలో ఆ దాడులను ఎదుర్కొనే శక్తులకు తెచ్చిన కృషి ఏ చూరిదేనని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం విస్తరిస్తుందని భారత దేశంలో పెరుగుతున్న కులమత రాజకీయాలను ఎదుర్కొనే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారని అన్నారు. విద్యార్థి దశ నుండి పోరాటంను అలవర్చుకొని ప్రజల కోసం విద్యార్థుల కోసం పోరాటం చేసిన మహానేత ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సాదిక్, ప్రశాంత్, యాకూబ్, పట్టణ కమిటీ సభ్యులు సాజిద్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కార్ల మోసగాళ్లపై పోలీసుల కఠిన చర్య

ఒకరు అరెస్ట్, పరారీలో నలుగురు నిందితులు



**సిద్దిపేట, సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి) :** కార్లు కిరాయికి తీసుకుని అమ్ముతున్న ముఠాపై సిద్దిపేట టూ టౌన్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఒకరిని అరెస్టు చేసి, ఆరు కార్లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు .టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన ప్రకారం, జూన్ నుంచి ఆగస్టు మధ్య నిందితులు రోజుకు పన్నెండు వందల చొప్పున కార్లు కిరాయికి తీసుకుని, వాటిని ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కొందరికి అమ్మేశారు. కార్ల యజమాని సమీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, పోలీసులు ఇబ్రహీంపట్నం వెళ్ళి ఆరు కార్లు స్వాదినం చేసుకున్నారు.అరెస్టు చేసిన పట్నం నరేష్‌ను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. మిగతా నిందితుల వద్ద మరో నాలుగు కార్లు ఉన్నాయని, వారిని త్వరలో అరెస్టు చేస్తామని ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు. కార్లు అద్దెకు ఇవ్వబోయే యజమానులు తప్పనిసరిగా కిరాయిదారుల పూర్తి వివరాలు సేకరించాలనీ. పరిచయం లేని వ్యక్తులకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కేసును చాకచక్యంగా చేదించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎస్ఐ ఆసిఫ్, సిబ్బంది కనకరాజు, ప్రశాంత్ రెడ్డి, వన్ టౌన్ సిబ్బంది భూమాలింగం, ఆఫ్జాల్‌లను ఏసీపీ రవీందర్ రెడ్డి అభినందించారు.

# ప్రజలంతా వ్యక్తిగత శరీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి









**ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలో గుణాత్మక విద్య ప్రమాణాలు నాణ్యమైన మెనూ విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యమైన వసతి**

**ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం కాల్ సెంటర్ ఏర్పాటు**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12** మండల కేంద్రమైన కౌడిపల్లి లోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. వసతి గృహంలోని వంటశాలను, సామాగ్రిని భోజనాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..... ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని వసతి గృహాలను సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వసతి గృహాలలో శిథిలవస్థ లో ఉన్న భవనాలను కూల్చే విధంగా మరమ్మత్తులకు ఉన్నవాటికి టాయిలెట్స్ కి మరమ్మత్తులు చేసే విధంగా అదనపు భవనాల అవసరమైతే ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. పురాతన భవనలు చదువుతున్న విద్యార్థులను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని అన్నారు. మండల ప్రత్యేక అధికారుల ద్వారా అన్ని సంక్షేమ పాఠశాలను ఆకస్మిక సందర్శనలు నిర్వహించి పాఠశాల సమర్ధ నిర్వహణకు ఉపాధ్యాయుల సమన్వయంతో తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు వర్షాకాలం నేపథ్యంలో వేడివేడి భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కాలం చెల్లిన వస్తువులను ఎట్టి పరిస్థితులలో ఉపయోగించే రాదని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పన నాణ్యమైన విద్యే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. గ్యాస్ సిలిండర్ పేలి ధంసమైన ఇంటి బాధితులను కలిసిన కలెక్టర్ మండల పరిధిలోని ముట్రాజ్ పల్లి గ్రామంలో ఇటీవల గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు ధ్వంసమైన ఆకుల శ్రీనివాస్ కుటుంబాన్ని కలెక్టర్ పరిశీలించారు. గ్యాస్ డీకేజీ ప్రమాదాన్ని అడిగి తెలుసుకున్నారు .మహిళలు వంట చేసేటప్పుడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు క్రమం తప్పకుండా రెగ్యులేటర్ గ్యాస్ పైప్ మార్చాలన్నారు. గ్యాస్ బండ తీసుకునే టప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు ప్రమాదాలు జరగకుండా గ్యాస్ ఉపయోగంపై మహిళలకు అవగాహన అవసరం అన్నారు. ముట్రాజ్ పల్లి గ్రామంలో పరిసరాల పరిశీలన ముట్రాజ్ పల్లి గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ పరిసరాలు పరిశీలించారు. వానాకాలం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ శాఖ ద్వారా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టి దోమలు లార్వాలను నిర్మూలించి ప్రజలకు విష జ్వరాల సోకకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన కలెక్టర్ సుడిగాలి పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. ఇల్లు నిర్మాణంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారులకు వచ్చే అపోహలకు అనుమానాలకు సమాధానంగా ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ అన్నారు ఒకటి ఎనిమిది సున్నా సున్నా 1800 599 59 91 టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుందన్నారు. లబ్ధిదారులు సామాన్య ప్రజల నుంచి ఫిర్యాదులు సమస్యలు సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యేలా చూస్తారు అన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్సైట్లో వారి ఇంటి నిర్మాణాలకు సంబంధించి ఫోటోలను అప్లోడ్ చేసుకునే అవకాశాన్ని వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ కూడా తెలుసుకుని విధంగా ప్రోగ్రాం రూపొందించబడిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటికలను నెరవేర్చుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా మొదల నుంచి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకొని ఇందిరమ్మ పథకాన్ని పూర్తి పారాదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్ ఎం ఈ ఓ బాల రాజు, వార్డెన్ జయరాజ్, ఆర్ఐ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు పడిగాపులు

**యూరియా కోసం లైన్లో జిరాక్స్ పత్రాలు**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12** యూరియా కోసం రైతులు వెల్దుర్తి రైతు వేదిక వద్ద వేకువజామున నుంచీ అధిక సంఖ్యలో క్యూలైనలో టోకెన్ల కోసం వేచి ఉన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు వేదిక మరియు సొసైటీ ఎదుట రైతులు యూరి యా కోసం బారులు తీరారు. శుక్రవారం 450 యూరియా బస్తాలు వచ్చాయని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఆ మొత్తాన్ని రైతుల నుండి పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని, వారికి సరిపడా యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.


## మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరిన్షన్ చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది...

**కల్హే ర్ పంచాయితీ సెక్రటరీ కృష్ణ చారి..**



**. కల్హే ర్. 12. సెప్టెంబర్ టప్రజా జ్యోతిఊ .** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ మండలంలో ఉన్న పలు నీటి ట్యాంకులను పారిశుధ్య అనుభవకులునైన నిపుణులచే మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించడం. మరియు క్లోరినేషన్ చేయడం జరిగింది క్రిమి కీటకాలు యొక్క బెడదను స్వచ్ఛమైన నీటిని అందించడానికి తరచుగా ఇలాంటి కార్యక్రమా లు శుభ్రం చేయడం వంటి పనులు చేయడం జరుగుతుందని ఎక్కడైనా తాగునీటి సమస్యలు లీకేజీ ఉంటే ప్రజలు గ్రామపంచాయతీ కార్మికులకు తెలియజేయాలని వెనువెంటనే వారికి సహాయ సహకారాలు అందించి మరమ్మత్తు చేయగలమని కల్హే ర్ పంచాయతీ సెక్రెటరీ కృష్ణచారి తెలిపారు వర్షాకాలం కావున ప్రతి ఒక్కరు మంచినీటిని వేడి చేసుకుని చల్లార్చి తాగవలెను ఏదైనా నీటి సమస్య వస్తే తమ కార్యాలయంలో సంప్రదించగలరు తెలపడం జరిగింది అలాగే ఇంటి పరిసరాల పరిశుభ్రం పిచ్చి మొక్కలు నీటి గుంతల్లో నీలిచిన నీటిని వెనువెంటనే శుభ్రపరచడం జరుగుతుందని ఎక్కడైనా అలాంటి పరిస్థితులు ఏర్పడితే నీటి కాలుష్యం జరిగే అవకాశం ఉంటుంది కావున సిబ్బందికి తెలియదు చేస్తే అట్టి సమస్యను వెనువెంటనే పరిష్కారం ఇవ్వగలమని తెలిపారు

# సమాజ నిర్మాణంలో గురువు పాత్ర గొప్పది









**-మంచి విద్యనిస్తే పిల్లల గుండెల్లో నిలిచిపోతారు**

**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహా**

**-126 మంది ఉత్తమ ఉపాద్యాయులకు పురస్కారాలు**

**అందోలు, సెప్టెంబర్12, (ప్రజా జ్యోతి):** సమాజ నిర్మాణంలో గురువు భాద్యత చాలా గొప్పదని, తల్లిదండ్రుల ఇద్దరి గుణములను కలిగిన వ్యక్తియే గురువు అన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం అందోలు మండలం అల్మాయిపేట లక్ష్మిదేవి గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ. మాణయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు హెల్త్ కార్డుల ప్రస్తావన తీసుకురాగా మంత్రి స్పందించారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి హెల్త్ కార్డు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అందోలు నియోజకవర్గంలో ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అద్భుతాలు జరుగుతాయని భావించాం కానీ జరగలేదని, తాను ఈ మాట రాజకీయంగా మాట్లాడడంలేదని, తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ప్రజాప్రభుత్వం సిద్ధం చేస్తుందన్నారు. మంచి చెడులను నేర్పుతూ సమాజ నిర్మాతలను తయారు చేయడంలో ఉపాద్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ఏదైన వృత్తిలో ఫ్యాషన్ ఉండాలని ఫ్యాషన్ ఉంటేనే కమిట్‌మెంట్ వస్తుందన్నారు. గురువు ఉన్న ప్రదేశంలో అక్కడి సమాజ ప్రవర్తన తెలుస్తుందన్నారు. ఆసుపత్రికి వెళితే ప్రజలకు ఆర్థిక భారం కలగకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. విద్య, వైద్యం, నైపుణ్యం వంటివి అందించడం ద్వారా ఈ పోటి ప్రపంచంలో బ్రతుకగలుగుతారనే నమ్మకం కలిగించాలన్నారు. విద్య, వైద్యం రెండు శాఖలు ముఖ్యమైనవన్నారు. గతంలో 8 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా పనిచేయడం నా అదృష్టంగా బావిస్తున్నానన్నారు. నాకు ఇష్టమైన శాఖ విద్యాశాఖయన్నారు. రూ.450 కోట్లతో 165 ఎకరాల విస్తీర్ణంలో జెన్‌టీయూ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నాకు నష్టం జరిగినా విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. 10



ఏళ్ల తర్వాత తాను నెలకొల్పిన విద్యా సంస్థల విలువలు బయటకు వస్తాయన్నారు. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలు, మండలానికొక మోడల్ పాఠశాలలు, కస్తూర్భా గాంధీ విద్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు. సమాజానికి బాలికల చదువు చాలా ముఖ్యమని, అమ్మాయిలు చదివితేనే ఓ చెల్లిగా, భార్యగా, తల్లిగా కుటుంబానికి సంపూర్ణ భరోసా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో రూ.15 కోట్లతో బాలికల విద్యా సంస్థల్లో మౌళిక వసతులు కల్పించామన్నారు. 3,4 నెలల్లో విద్యా సంస్థల రూపు రేఖలు మారిపోతాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజనర్సింహా అంటే అందోల్ నుండి గుర్తింపు వచ్చిందని, అందుకే ఈ ప్రాంతానికి రుణపడి ఉంటానని అన్నారు. ఏ నాయకుడికైనా ఓటేస్తే రాబోయే 5ఏళ్లలో నాకుటుంబానికి, గ్రామానికి, సమాజానికి ప్రాంతానికి అభివృద్ధి ముడిపడి ఉందని గ్రహించి ఓటెయ్యాలన్నారు. ఓటు విలువ తెలిసిననాడే ప్రజా స్వామ్యం పటిష్టంగా ఉంటుందన్నారు. దారి చూపెట్టడం కాదు..దారి నిర్మంచేవాడే నాయకుడు మనిషి సంఘజీవి అని అరిస్టాటిల్ చెప్పిన విషయాన్ని గుర్తు చేసారు. తెలంగాణ వచ్చిన తర్వాత అద్భుతాలు జరుగుతాయనుకున్నామని కాని జరుగలేదన్నారు. అంగన్‌వాడీ విద్య తర్వాత విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాద్యాయులుగా నాణ్యమైన విద్యను అందించి డ్రాపౌట్స్ తగ్గించాలన్నారు. అందుకు ప్రభుత్వం కృషి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నిర్వహించామని, కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందిన వారికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన “ఆవుల రాజిరెడ్డి”

**మాసాయిపేట్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 12** మాసాయిపేట గ్రామంలో మరణించిన కుక్కదువ్వ అంజయ్య కుటుంబ సభ్యులను శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. అనంతరం మాసాయిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోడూరి జగదీష్ గౌడ్ తండ్రి కిష్ట గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో వారిని కూడా కలసి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాసాయిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ ఊదండపురం నాగరాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండారం శీను, అలాగే నాయకులు దశరథ్, వెంకటేష్, లక్ష్మణ్, శంకర్, రమేష్, బాలేష్, శ్రీనివాస్, ప్రకాష్, గ్యాస్ రాజు, ధనరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## చెట్ల కొమ్మలు నరికినందుకు 5000 జరిమానా విధింపు

**మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**



**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 12** తూప్రాన్ మున్సిపల్ పరిధి లోని మోర్ సూపర్ మార్కెట్ ముందు ఉన్న చెట్టు కొమ్మలను మున్సిపాలిటీ అనుమతి లేకుండా నరికి వేసినందున మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మోర్ సూపర్ మార్కెట్ వ్యాపార సముదాయానికి 5000 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎవరైనా సరే మున్సిపల్ కు సంబంధించిన చెట్లను గాని, మొక్కలను గాని నరికివేసిన, తీసివేసిన కఠిన చర్యలు తీసుకుంటా మని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ శాఖ దుర్గయ్య, ఎన్విరాన్మెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో ముందుంటూ.. ప్రజా నాయకుడిగా మన్ననలు

**రెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్**





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రజాసేవయే పరమవదిగా ప్రజల మన్ననలు పొందుతున్న రెడ్డిపల్లి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్. శుక్రవారం తన జన్మదినం సందర్భంగా గ్రామంలోని వాటర్ ప్లాంట్ గత కొంతకాలం నుండి నిరుపయోగంగా ఉన్నటువంటి నీటి శుద్ధి యంత్రాన్ని తన సొంత నిధులతో మరమ్మతులు చేయించి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి చేతుల మీదుగా టెంకాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని వృద్ధులకు చేతి కర్రలను, వాకింగ్ స్టిక్'లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు తమదైన శైలిలో ముందుంటూ.. ప్రజా నాయకుడిగా అందరి మన్ననలు పొందుతూ గ్రామ అభివృద్ధికి పాల్పడుతున్న అశోక్ గౌడ్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, బండారి గంగాధర్, సుధీర్ కుమార్ గౌడ్, సాయి గౌడ్, రవి యాదవ్, ఆంజనేయులు, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు





యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

**కలెక్టర్ పి. ప్రావిణ్య**

**సంగారెడ్డి , సెప్టెంబర్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ– త్రాగునీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు. భవనాన్ని వినియోగంలోకి తెచ్చి, స్కిల్ డెవలప్మెంట్ లో , హాస్పిటల్ మేనేజ్మెంట్, హోటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందు కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్ షార్ట్‌టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ఈ భవనంలో హోటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు ,బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు రూపొందించాలని సూచించారు. ఈ సందర్శనలో డైరెక్టర్ వెంకటరమణ, ఈ డి ఎస్సి కార్పోరేషన్ రామాచారి జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

# సమాజ నిర్మాణంలో గురువులే మార్గదర్శకులు

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి దామోదర్ రాజనర్సింహ

**నెంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్:-** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆందోల్ మండలం ,సంగుపేట లోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ– ప్రభుత్వం విద్య , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందోల్ నియోజక వర్గాన్ని విద్య , వైజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . నియోజక వర్గం లో బాలికల విద్యాభివృద్ధి కి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు . ఇప్పటికే మహిళా పాలిటెక్నిక్ కాలేజ్ లు , నర్సింగ్ కాలేజీ లు , కేజీబీవీ లు , మోడల్ స్కూల్ లు , గురుకులాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు , సుమారు 160 ఎకరాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు . మెరుగైన విద్య, ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా . ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిదే గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. సమాజంలో మార్పు తేవడంలో, సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు . విద్యార్థులకు శాశ్వత దిశానిర్దేశం చేసే వారు ఉపాధ్యాయులు. గురువు అనేది సమాజానికి ఆదర్శం చూపించే వ్యక్తి. 'మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్న శ్లోకం ఈ సత్యాన్ని ప్రతిపాదిస్తోంది అని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్యరంగాలు ప్రతి కుటుంబానికి మౌలిక అవసరాలని ఆయన హితవు పలికారు.



విద్యార్థుల్లో నైపుణ్యం, ప్రమాణాలతో కూడిన బోధన ద్వారా మాత్రమే లక్ష్యం సాధన దిశగా నడిపించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లలే దేశానికి నిజమైన ఆస్తి కాబట్టి వారిని సమగ్రంగా తీర్చిదిద్దడంలో గురువుల భూమిక మరువరానిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానిస్తూ, వారి సేవలను మంత్రి ప్రశంసించారు. సమాజాన్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే కర్తవ్యభారం ఉపాధ్యాయులదేనని గుర్తుచేస్తూ, అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యా రంగంలో మరింత కృషి చేస్తూ, తమ వృత్తి పట్ల సమగ్ర నిబద్ధతతో ముందుకు సాగాలని కోరారు. ఈ వేడుకల్లో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు .

## మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.




**అల్లాదుర్గం సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**అల్లాదుర్గం.. గురుపూజోత్సవం పరిష్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అల్లాదుర్గం మండలంలోని 16 మంది ఉపాధ్యాయులను శుక్రవారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. ఘనంగా సన్మానించారు. అందోల్ సంగుపేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో భాగంగా మండలం నుండి ఎంపికైన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు 2, తోపాటు మండల ఉత్తమ ఉపాధ్యాయులు 14 మందిని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ్ తో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గురుకుల హాస్టల్ ను సందర్శించిన జిల్లా నాయకులు



**సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** మునిపల్లి మండల లింగంపల్లి గ్రామంలోని గురుకుల బాలుర హాస్టల్ ను జిల్లా ఇన్చార్జి బీఎస్పీ పిప్పడ్ పల్లి మోహన్, బీసీ జేఏసీ జిల్లా ఇన్చార్జి రమేష్ యాదవ్ శుక్రవారం సందర్శించడం జరిగింది. 40 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థలో ఉండగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భోజన విరామ సమయంలో హాస్టల్ బిల్డింగ్ గోడ కూలి ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని వారు వాపోయారు. జిల్లా, మండల అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వారు అన్నారు. విద్యార్థుల బాగోగులపై ప్రభుత్వం సరిగ్గా దృష్టి పెట్టకనే వసతిగృహం కూలిపోయిందని అన్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులు చదువుకొని పై స్థాయికి పోవాలని తల్లిదండ్రులు ఆశలు పెట్టుకుంటే ఈ ప్రభుత్వా నిర్లక్ష్యం వలన భయం గుప్పెట్లో చదువుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే నూతన భవనాలను వెంటనే నిర్మించాలని వారు కోరారు.

## సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిన కాలి సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హుస్సేన్ వెల్లడించారు. ఈనెల 15, 16 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

# హరీష్ రావుకు అందోల్ నేతల సంఘీభావం

**-కాళేశ్వరం కేసును సిబిఐ విచారణకి ప్రభుత్వం ఆదేశించడాన్ని నిరసిస్తూ క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో హరీష్ ను కలిసిన నేతలు**



**అందోలు, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి హరీష్ రావును వారి స్వగృహంలో ఆందోల్ బిఆర్ఎస్ నేతలు శుక్రవారం కలిసి సంఘీభావం తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పేరుతో కేసును సిబిఐ విచారణకి ప్రభుత్వం ఆదేశించడాన్ని నిరసిస్తూ..ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ముఖ్య నాయకులు హరీష్ రావు నివాసంలో వారిని కలిసి తమ సంఘీభావం తెలిపారు. తెలంగాణ రాష్ట్రన్ని సస్యశ్యామలం చేసే అద్భుతమైన ప్రాజెక్టు కాళేశ్వరం అంటూ ఇది తెలంగాణ ప్రజల, రైతుల జీవితాలను మార్చేందుకు అపర భగీరథుడు చేసిన ప్రయత్నం అని, ఈ ప్రాజెక్టు కు రాష్ట్ర ప్రభుత్వం కావాలనే అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేయడం పట్ల అందోల్ నెతలంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగానే కాళేశ్వరంలో అవినీతి అంటూ కేసీఆర్ ని, హరీష్ రావుని కేసుల పేరుతో వేధించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందోల్ నియోజకవర్గం మొత్తం మీ వెంటే ఉంటుందని, మీరు అధైర్య పడొద్దు అంటూ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తన అనుచరులతో కలిసి భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సేవ చేయడం మానేసి కేవలం కక్ష సాధింపు రాజకీయాలు చేస్తుందని ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పైన మండిపడ్డారు. ప్రజల సంక్షేమం, రైతులకు సకాలంలో ఎవరువులు, వృద్దులకు పెన్షన్, యువతకు ఉద్యోగ కల్పన వంటివి గాలికి వదిలేసి, డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాపైన ఎన్ని కేసులు పెట్టినా తెలంగాణ ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ సర్కార్ కు గట్టిగ బుద్ధి చెప్తారని అన్నారు.

# భూములు కొంటున్నారా జాగ్రత్తా...

**సీఐ వెంకట్ రెడ్డి**




**సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా కంగ్టి/సిర్గాపూర్/కల్హేర్ పరిధిలో భూములు కొంటున్నారా జరా పైలేం. సీఐ వెంకట్ రెడ్డి సీఐ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ...కొంత మంది బ్రోకర్లు రైతులతో మాట్లాడుకుని డబ్బులు ఇస్తాం పాస్ బుక్ సంతకం చేస్తే అన్ని మేమే చూసుకుంటాం అని మాయమాటలు చెప్పి హైదరాబాద్ నుండి భూమి తక్కువ 4,6,10,12 లక్షలకు వస్తుంది అని కొంత మంది బ్రోకర్లను కలిసి రప్పించి ఇలా చేస్తారు. మొదటి మోసం ఎక్కడో గుట్టల మీద ఉన్న భూమినీ, లోయలలల్లో ఉన్న భూమినీ, ప్రాజెక్టులో మునిగినా భూమిల పాస్ బుక్ చూపించి రోడ్ పక్కన ఉన్నది తక్కువ 4,6,10,12 లక్షలకు వస్తుందిని నమ్మించి అమ్ముతారు జాగ్రత్త. కొంత మంది దళారులు రైతులకు అమ్మే ఉద్దేశం లేకున్న కొంత డబ్బు ఇస్తాం అని నమ్మించి అగ్రిమెంట్ మీద సంతకం పెట్టించుకొని 25% అమౌంట్లో నుండి కొంత రైతుకు ముట్టజెప్పి, తర్వాత రిజిస్ట్రేషన్ చేయ్యమంటే రైతులు, దళారులు ఇబ్బందులకు గురిచేస్తారు. రైతులు జాగ్రత్తగా ఉండాలి మీరు ఒకసారి ఇలాంటి మోసంలో సంతకం చేస్తే మీకు కేసులతో ఇబ్బందులు తప్పవని సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. కల్హేర్, సిర్గాపూర్, కంగ్టి పోలీస్ స్టేషన్లలో గతంలో బ్రోకర్ మీద, రైతుల మీద కేసులు నమోదు కూడా అయినవి జాగ్రత్తగా ఉండాలి అని సీఐ వెంకట్ రెడ్డి కోరారు.

## విధుల్లో చురుకుదనం చూపించాలి

**కమాన్ పూర్:** విధుల్లో చురుకుదనం చూపెట్టాలని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. గ్రామ పరిపాలన అధికారులుగా నియమితులై వారు తహసిల్దార్ ముస్త్యాల వాసంతి వద్ద శుక్రవారం తమ ఉద్యోగ చేరిక రిపోర్టును అందించారు. ఇందులో కారంగుల రవీందర్ (పేరా పల్లి) భూక్య జ్యోతి (నాగారం) దుర్గం నాగరాజు (రొంపి కుంట) క్లస్టర్లను కేటాయించారు. వీరితోపాటు కారంగుల అశోక్, దాసరి రాజేందర్ ,మంథని కృష్ణ, లకు క్లస్టర్లను కేటాయించలేదు. ఇందులో గుండారం జూలపల్లి కమాన్ పూర్ క్లస్టర్లు మిగిలి ఉన్నాయి. వీరికి త్వరలోనే కేటాయించడం జరుగుతుందని తహసిల్దార్ వాసంతి తెలిపారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడు తూ తమకు కేటాయించిన పనులను తూచా తప్పకుండా చేయాలని సక్రమంగా విధుల్లో హాజరై పనులు పూర్తిచేయాలని అన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు.

## అడిషనల్ కలెక్టర్ బి.రాజా గౌడ్

**జగిత్యాల :** సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు)బి.రాజా గౌడ్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ ఛాంబర్లో నూతనంగా అడిషన ల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా శు క్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.రాజా గౌడ్ ను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ అసోసియేషన్స్ జగిత్యాల శాఖల అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆయా సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చాలు అందించి స్వాగతించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ గతం లో జగిత్యాల

## ఈరోజు లింగంపల్లి గురుకుల హాస్టల్ నూ సందర్శించిన బీసీ జేపీసీ జిల్లా ఇంచార్జ్ రమేశ్ యాదవ్.




**మునిపల్లి సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :-** బీఎస్పీ జిల్లా ఇంచార్జ్ మోహన్ మాట్లాడుతూ అధికారులునిర్లక్ష్యం వలన హాస్టల్ కూలిపోవడం జరిగింది. 50 సంవత్సరాలు కింద కట్టిన హాస్టల్ స్థానిక అధికారాలు ఎంపీడీవో గాని యం ఆర్ ఓ గాని డి వో గాని కలెక్టర్ గాని హాస్టల్ స్కూల్లో గాని జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా సందర్శించాలి ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలి ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకొని పై స్థాయికి పోవాలని తల్లిదండ్రు ఆశ పడుతుంటే ఇక్కడ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన అధికారులు నిర్లక్ష్యం వలన జరిగిన సంఘటన వెంటనే మరమ్మతులు చేపట్టాలి ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం

## ఈ నెల 13న జాతీయ మెగాలోక్ అదాలత్.

**లోక్ అదాలత్ ను కక్షిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలి.**

**మునిపల్లి సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి:-** ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మునిపల్లి యస్.ఐ, యం. రాజేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా యస్ ఐ మాట్లాడుతూ ఈ నెల 13 న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, , బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని యస్ ఐ గారు తెలియజేయడం జరిగింది. యస్.ఐ. అప్ పోలీసు, మునిపల్లి పోలీసు స్టేషన్.

# మానవుడు జీవించడానికి అవసరమైన అనుభవాలను అందించేదే సాంఘికశాస్త్రం

**మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు**



**దౌల్తాబాద్ సెప్టెంబర్0 12: ప్రజా జ్యోతి** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్ లో సాంఘిక శాస్త్రం పై కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు మాట్లాడుతూ సమాజంలో మారుతున్న సామాజిక పరిసరాలకు అనుగుణంగా ఎలా మసలుకోవాలో బాలబాలికలకు తెలియజేయడం, విద్యార్థులు తమ భవిష్యత్తు జీవనాన్ని ఉపయోగకరంగా సాగించడానికి అవసరమైన విలువలు, వైఖరులు, అభిరుచులు, నైపుణ్యాలు, మానవ సంబంధాలను పెంపొందించడమే సాంఘికశాస్త్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బాలబాలికల్లో పాఠశాలస్థాయి నుంచే అంతర్జాతీయ అవగాహన, విశ్వమానవ సౌభ్రాతృత్వం, మానవ సంబంధాలను పెంపొందించాలనే ఉద్దేశంతో వివిధ సామాజికశాస్త్ర విభాగాల నుంచి ఎంపిక చేసిన పాఠ్య విషయాలతో 'సాంఘికశాస్త్రం' రూపొందించారన్నారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశంలో నేర్చుకున్నటువంటి అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నేర్పించాలన్నారు. ప్రతి విద్యార్థిలో అన్ని అంశాలపై అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేసినప్పుడే ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి అవకాశం సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు నవీన్ కుమార్, భాస్కర్ రెడ్డి,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

# కులాంతార వివాహ జంటలకు రక్షణ కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్న తొగుట సిఐ పై చర్యలు తీసుకోవాలి

**-రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు డిబిఎఫ్ విన్నపం.**



**రాయపోల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** కులాంతార వివాహహాలు చేసుకొని రక్షణ కోసం పోలీస్ స్టేషన్ ను సంప్రదించిన జంటలకు రక్షణ కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తోగుట సిఐ పై చర్య తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కార్యాలయం హైదరాబాద్ లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు తొగుట సీఐపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగ్గా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్, రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామాలకు చెందిన దళిత యువకులు కులాంతార వివాహలు చేసుకొని రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే, అలాంటి జంటలకు రక్షణ కల్పించకుండా కౌన్సిలింగ్ పేరుతో జంటలను విడదిస్తున్నారని పిర్యాదు చేశారు. ఈ విషయం పై స్పందించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సిద్దిపేట పోలీస్ కమిషనర్ కు పూర్తి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకొవాలని ఆదేశాలను జారి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహనాడు మెదక్ జిల్లా అధ్యక్షులు కళ్ళూరి సంజివ్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయునికి సన్మానం




దౌల్తాబాద్ సెప్టెంబర్ 012: ప్రజా జ్యోతి పాఠశాల కాంప్లెక్స్ సమావేశంలో మండల సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో నూతనంగా పదోన్నతి పై దౌల్తాబాద్ బాలుర ఉన్నత పాఠశాలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చామకూర అనిల్ కుమార్ ను శాలువాతో సత్కరించి రిటైర్డ్ ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య ఆదర్శ జీవన కథనం పుస్తకం బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా బాధ్యతలు నిర్వహించిన అనిల్ కుమార్ ప్రధానోపాధ్యాయులుగా రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అదేవిధంగా ఉత్తమ ఉపాధ్యాయులు సావిత్రి పదోన్నతి పొందిన లలిత, శ్రీనివాస్ లకు కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు,రిసోర్స్ పర్సన్స్ భాస్కర్ రెడ్డి,నవీన్, ఫోరమ్ కన్వీనర్ సత్యనారాయణ, కో కన్వీనర్ కిషన్ రెడ్డి,రవీందర్,దశరథం ,పిడి విష్ణు, రమ, సిఆర్పి రాజు తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వంటేరు ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన టియంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగుల రాజు ముదిరాజు



**గజ్వేల్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అటవి అభివృద్ధి సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంటేరు ప్రతాప్ రెడ్డి ని టియంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాగుల రాజు పరామర్శించారు. ప్రతాపరెడ్డి తల్లి వజ్రమ్మ మరణించిన విషయం తెలుసుకొని శుక్రవారం నాడు జగదేవపూర్ మండలం దౌలాపూర్ లో వంటేరు వజ్రమ్మ చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు.వారితో పాటు జగదేపూర్ ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులు హేమసురేష్, ముదిరాజ్ సంఘం మండలం మహిళా అధ్యక్షురాలు కొన్నే జెయమ్మ తదితరులు ఉన్నారు.

## సాగు పెరిగింది యూరియా తగ్గింది

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**



**గజ్వేల్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** ఒక బస్తా యూరియా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొన్నదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లో ఎర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పంటకు సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తూ నిరాశతో వెనుదిరుగుతున్నారు. పత్తి మొక్కజొన్న దిగుబడి వచ్చే క్రమం వరి పోట్టకాంధే సమయంలో రైతులకు యూరియా కష్టాలు ఎదురవడం బాధాకరమైన విషయం అన్నారు. యూరియా సరఫరా తక్కువగా ఉండడం, అనూహ్యంగా గత ఏడాదికన్నా పంటల సాగు పెరగడంతో రైతుల కష్టమంతా కాదన్నారు.యూరియా వాడితే తప్పా దిగుబడి ఆశించిన స్థాయిలో రాదనేది రైతుల బావన. గతంలో యూరియా కొరత లేదు ఎదవిధంగా రైతులు యూరియా అందుబాటులో ఉంటుందనుకున్నారు.రైతులు రాత్రనక.. పగలనక ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. తిండి, తిప్పలు మని పొద్దంతా లైన్లలో ఉన్నా ఒక్కొక్క సారి ఒక్క బస్తా కూడా దొరకడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కోట్లాడుకునే పరిస్థితి ఏర్పడింది.రైతు రాజ్యం ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని సీఎం రేవంత్ రెడ్డి ని పేర్కొన్నారు, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో ఎరువులు అందించిన ఘనత కేసీఆర్ కు దక్కించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల బస్సులో మహిళలు సీట్లు దొరక్క కొట్టుకుంటున్న సందర్భాలు చూశానని, ప్రస్తుతం యూరియ దొరక్క మార్కెట్ యార్డులోనే మహిళలు శిగపట్లు పట్టుకోవ డానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండి పడ్డారు. పంటకు సకాలంలో యూరియా అందక ఎదుగుదల ఆగిపోతుందని, యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

# నేడే మెగా జాబ్ మేళా

-ఉద్యోగ వేటకు హరీష్ రావు చేయూత

-అడుగు బయట పెడితేనే బంగారు భవిష్యత్తు

-ఈ 13 న విపంచిలో మెగా జాబ్ మేళా



**సిద్దిపేట, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):-** ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లభించక ఖాళీగా ఉన్న యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో సిద్దిపేట లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈనెల 13వ తేదీన సిద్దిపేటలో నిర్వహించే మెగా జాబ్ మేళాకు వచ్చి మీ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కృషితో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టర్ ను గురువారం నాడు పార్టీ పట్టణ అధ్యక్షులు సంపత్ రెడ్డి,మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పాలసాయిరాం, ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,మీ చదువుకు సార్ధకత చేకూరాలన్నా.. మీ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరాలన్నా.. బంగారు భవిష్యత్తు వైపు మీ అడుగులు పడాలన్నా ఈ జాబ్ మేళా వైపు అడిగేయండి.. ఒక్క అడుగు బయటకు పెట్టండి.. మీ జీవిత ఆశయాన్ని సాదించుకోవాలన్నారు. ఎంత సేపు సిద్దిపేట లోనే ఉండి ఉద్యోగం చేస్తూ ఇక్కడే ఉంటా అనే మీ ఆలోచన నుండి బయట కు రావాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట నియోజకవర్గ నిరుద్యోగ యువతి యువకుల కోసం జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నారని.. ఉద్యోగం చిన్నదా పెద్దదా అని కాకుండా ఎదో ఒక ఉద్యోగం చేస్తా కావాలి అనే తపన ఉండాలన్నారు.పదవ తరగతి నుండి ఇంజనీరింగ్ చదివిన యువతి యువకులకు మంచి అవకాశాలు రానున్నాయని, జాబ్ మేళా లో ఇరవై కంపెనీ లు నలభై మంది హెచ్.ఆర్ లు పాల్గొంటారన్నారు. ఆసక్తిగలవారు కరపత్రం లోని క్యూ ఆర్ కోడ్ లో రిజిస్టేషన్ కావాలని, ఇంజనీరింగ్ విద్యార్థులకు టెక్ మహేంద్ర, టి సి ఎస్, ఇన్ఫోసిస్ కంపెనీ లు, ఐ టి ఐ వాళ్లకు ఎం ఆర్ ఎఫ్ కంపెనీ వంటి సంస్థల్లో ఉద్యోగ అవకాశం లభించే అవకాశం ఉందన్నారు. జాబ్ మేళా కు వచ్చే యువత నాలుగు సెట్ల బయోడేటా తీసుకురావాలని కోరారు.

# రోడ్డు సమస్య తీర్చాలని గ్రామస్థుల వినతి

గతంలో మంజూరైన రోడ్డు నిర్మాణం

పనులను వెంటనే ప్రారంభించాలి




**గజ్వేల్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామం నుండి గజ్వేల్-వెంకట్రావుపేట పిడబ్ల్యూడి రోడ్డుకు రావడానికి గల రహదారి పూర్తిగా గుంతలమయం అయిందని ఆ రహదారిని వెంటనే మరమ్మత్తు చేయాలని కోరుతూ శుక్రవారం గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కి,ఆర్అండ్ బీ కార్యాలంలో డీఈ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ గజ్వేల్ మండలంలోనే అతిపెద్ద గ్రామమైన అహ్మదీపూర్ గ్రామంనుండి ఇటు చదువుల కోసం,అనేక పనుల నిమిత్తం రోజు వందలాది మంది ప్రజలు గజ్వేల్,సిద్దిపేట పట్టణాలకు ప్రయాణాలు చేస్తారని కానీ గ్రామం నుండి గజ్వేల్-వెంకట్రావుపేట ప్రధాన రహదారి వరకు గతంలో 15-20 సంవత్సరాల క్రితం వేసిన రోడ్డు పూర్తిగా శిథిలమై గుంతలమయంగా మారిందని అన్నారు.స్కూల్ పిల్లలు,ఆటోల్లో ప్రయాణించే మహిళలు,ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవాళ్లకు బాగా ఇబ్బందిగా మారిందని తరచూ గుంతల వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.గత ప్రభుత్వంలో ఈ రహదారి పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధీనంలో ఉండగా దానిని ఆర్ అండ్ బీ డిపార్టుమెంటుకు బదిలీ చేసి కోల్గూర్ వరకు ఈ రహదారిని రెండు వరసల రహదారిగా మార్చేందుకు గతంలో కేసీఆర్ హయాంలో 9 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరీ చేయడం జరిగిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి మీద కక్షపూరితంగా వ్యవహరిస్తూ దానిని రద్దు చేసిందన్నారు.ఈ గ్రామ ప్రజలు రహదారి గుంతలమయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి గతంలో మంజూరైన రోడ్డు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.అదే విధంగా తెలంగాణలో అతి పెద్ద పండగ అయిన బతుకమ్మ,దసరా పండగలు రాబోయే కొద్ది రోజుల్లోనే వస్తున్నందున మహిళలకు ఇబ్బంది కలగకుండా గ్రామంలో,చెరువు కట్ట మీద వెంటనే విద్యుత్ దీపాలను బాగుచేయాలని,అదేవిధంగా గ్రామంలో పారిశుధ్య చర్యలకు కూడా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతుబందు సమితి మాజీ అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, నేతలు రామగౌడ్, సత్య గౌడ్, మహిపాల్ రెడ్డి, సాకలి శ్రీనివాస్, కుర్మా బాలయ్య, కిష్టారెడ్డి, రాములు గౌడ్, గోపాల్ రెడ్డి, మంద యాదగిరి, సంజీవ రెడ్డి, లచ్చిరెడ్డి, బస్వరాజు కనకయ్య, కొండల్ రెడ్డి, శనిగారి కరుణాకర్, డప్పు ప్రశాంత్, ఎర్ర భూపతి, తలరి నర్సింహులు, క్యముద్రి రవి, ఆకుల మల్లేశం, తదితరులు ఉన్నారు.

## స్నేహితుడి డబ్బులు తిరిగి రాక మనస్తాపం యువకుడు ఆత్మహత్య



**కొమురవెల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** స్నేహితుడికి ఇచ్చిన డబ్బులు తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కొమురవెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికంగా పెయింటింగ్ పనులు చేస్తూ జీవిస్తున్న సిలివేరు నరేష్ (24) గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని మృతి చెందాడు. తలుపులు తెరిచి చూసిన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆయన మృతదేహాన్ని గమనించారు. డబ్బులు తిరిగి రాకపోవడమే నరేష్ ఆత్మహత్యకు కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## మానవత్వాన్ని చాటుకున్న మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 012:** ప్రజా జ్యోతి సబ్ స్టేషన్ లో విద్యుత్ తీగలకు తగిలి తీవ్ర గాయాలతో పడిపోయిన కోతిప్రాణాలను రక్షించి మానవత్వాన్ని చాటుకున్న మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని కోతి సబ్ స్టేషన్ లో విద్యుత్ తీగలకు తలగడంతో ప్రాణప్రయస్థితిలో కొట్టుమిట్టాడుతున్న కోతిని చూసి మానవత్వాన్ని చాటుకున్నాడు. దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్. గాయపడిన కోతిని చూసి వెటర్నరీ వైద్యులకు సమాచారం అందించి గాయపడిన కోతికి చికిత్స చేయించి కోలుకున్న కోతికి పండ్లను తినిపెంచాడు. జంతువుల పట్ల కూడా ఇంత మానవత్వం చూపించడం నిజంగా గొప్ప విషయమని స్థానికులు ప్రశంసించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ



**బెజ్జంకి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని గుండారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎలకంటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం రోజు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. తన ప్రగాడ సానుభూతి తెలిపి, మనోధైర్యం చెప్పడం జరిగింది. ఆయన వెంట పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, చెట్టి రాజు, మాజీ సర్పంచ్ కోని నర్సయ్య, పుల్ల పోచయ్య, భైర సంతోష్, సాధిక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం





- మురికి కాలువలు లేక పలు వార్డుల్లో ఇబ్బందులు.
- చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారిన కాలనీ
- పట్టించుకోని అధికారులు.
- పత్తాలేని ప్రత్యేక అధికారులు

**రాయపోల్ సెప్టెంబర్ 12ప్రజా జ్యోతి** మురికి కాలువలు లేకపోవడంచిన్నపాటి వర్షానికి కాలనీ చిత్తడిగా మారిపోవడంఇండ్లల్లోకి నీళ్లు రావడంతో పాటు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాయపోల్ మండలంలోని కొత్తపల్లి రామ్ సాగర్ అనాజిపూర్ రాయపోల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మురికి కాలువలు నిర్మించిన వాటిని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు వర్షాలు కురిస్తే కాలనీలో ఉంటున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో గ్రామ నివాసులు ఇబ్బందులు పడుతున్నారు మండలంలోని కొత్తపల్లి గ్రామాలలో మురికి కాలువలు నిండి ఇండ్లలోకి నీళ్లు రావడంతో చాలా ఇబ్బందులు పడుతూ అధికారులకు తెలిపిన పట్టించుకోకపోవడంతో కాలనీవాసులు వాపోతున్నారు. ప్రతిసారి ఎన్నికల్లో నాయకులు హామీ ఇస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం మారడం లేదని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలు పడితే కాలనీ మొత్తం జలమయంగా మారి ఇండ్ల లోకి నీరు వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాయపోల్ మండల కేంద్రంలో ఆరవ వార్డులో ఇండ్లలోకి నీరు చేరడంతో బయిటకు వెళ్లాలంటే కాలనీవాసులు జేంకుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో కూడా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని. అధికారులు పత్తా లేకుండా పోయారని. తమ కాలనీలో ఇబ్బంది ఉన్న పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. మురికి కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని. గతంలో పలుమార్లు అధికారులు నాయకులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ వ్యహరిస్తున్నారని . నాయకులు కూడా పట్టించుకోక పోవడంతో తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలనో అర్థం కావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు. అధికారులు స్పందించి తమ కాలనీలో తక్షణమే మురికి కాలువ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆరో వార్డు కాలనీవాసులు పేర్కొంటున్నారు గ్రామ ప్రజల అభిప్రాయం రాయపోల్ మండలంలోని కొత్తపల్లి అనాజీపూర్ రాయపోల్ గ్రామంలో ఎస్సీ కాలనీలోని అనేక సమస్యలు ఉన్నాయని ఎన్నికల అప్పుడే మా దగ్గరకు వచ్చి ఓట్లు అడుగుతారు తప్ప ఎన్నికలు ముగిసిన తర్వాత ఏ నాయకుడు అధికారులు కాలనీలకు ఏ నాయకుడు ఏ ప్రజా ప్రతినిధులు అధికారులు ఎవరు కూడా కాలనీని వైపు చూడరు అని అన్నారు పలుమార్ల అధికారులకు ప్రజాప్రతినిధులకు సమస్యలు విన్నవించిన పరిష్కరించడం లేదు అని వెంటనే ప్రభుత్వం స్పందించి మా కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు రాంసాగర్ అనాజీపూర్ రాయపోల్ గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి మా గ్రామంలో ఎలాంటి పనులు చేపట్టలేదని మురికి కాలువలు లేక ఆరో వార్డులో వర్షం పడితే రోడ్డు నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరో వార్డులో మురికి కాలువ లేకపోవడంతో రోడ్డుపై నీరు నిలవడంతో దోమలు రోడ్డుపై నీళ్లు నిలవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు గత ఐదు సంవత్సరాలు నుండి అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు ఆరో వార్డును పట్టించుకోకపోవడంతో రోడ్డుపై నడుస్తుంటే గుంతల మయంగా ఉండి నీరు ఏమవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు

# వారాంతపు రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే

- ధర్నాల పేరుతో ఎమ్మెల్యే దుష్ప్రచారం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కమలాకర్



**దుబ్బాక, ప్రతినిధి సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చాల్సిన ఎమ్మెల్యే వారాంతం రోజుల్లో చుట్టపుచూపుగా వచ్చి ప్రభుత్వం పట్ల దుష్ప్రచారం చేస్తున్నాడని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరు కమలాకర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు , నేడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. నాడు పి. ఏ.సి.ఎస్.లో అవినీతి అక్రమాలు జరిగాయని, బ్లాక్ లో యూరియా అమ్మిన దానిపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. గతంలో నేటి ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో అభివృద్ధి పనులకు కనీసం కొబ్బరికాయలు కూడా కొట్టనివ్వలేదన్నారు. ఇలాంటి వ్యక్తి నేడు రైతుల కోసం మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వీకెండ్ రాజకీయాలు మానుకొని ఆత్మ విమర్శ చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మెర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని మాజీమంత్రి హరీష్ రావు పరమర్శ



**నంగునూర్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన నంగునూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు చెలికాని మల్లేశం తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని శుక్రవారం నాడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఆకుపత్తిని రాము బావ ఘనపూర్ గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ సత్యం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు వీరితోపాటు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి నాయకులు కోల రమేష్ గౌడ్ బద్దిపడగ కృష్ణారెడ్డి మల్లయ్య లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆర్థిక సాయం అందించిన శివసేన యూత్ సభ్యులు




**బెజ్జంకి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లికి చెందిన యువకుడు సంగెం రాజేందర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మరణించగా, వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువజన సభ్యులందరు పరామర్శించి, 10,000 రూపాయలు ఆర్థిక సహాయంను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శివసేన యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి చిత్రం వేసిన రామకోటి రామరాజు

**15వ ఉప రాష్ట్రపతిగా సి. పి రాధాకృష్ణన్**

**సబ్బుబిళ్ళ మీద అద్భుత చిత్రం ఆవిష్కరణ**




**రాయపోల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** భారత్ దేశ 15వ ఉప రాష్ట్రపతిగా శుక్రవారం నాడు న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో సి. పి. రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా అయన చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి శుభాకాంక్షలు తెలిపారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్బంగా మాట్లాడుతూ క్రమ శిక్షణతో, ఆర్ఆర్ఎస్ సిద్ధాంతాలతో క్రింది స్థాయి నుంచి అంచేలంచెలుగా నేడు ఉప రాష్ట్రపతి స్థాయికి రావడం కృషి, పట్టుదలే కారణం అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ గా రాజీనామా చేసి ఉపరాష్ట్ర పతిగా బాధ్యతలు స్వీకరించారు. సల్ప వ్యవధిలోనే ఇద్దరు పనిచేసిన అనుభవం రాధాకృష్ణన్ దే అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం





ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

**బెజ్జంకి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ, పలు ఆసుపత్రులలో చికిత్స పొందిన, మండలంలోని వివిధ గ్రామాల పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శు లబ్ధిదారులకు 11,70,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని, వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎంపీడీఓ కె.ప్రవీణ్, తహసీల్దార్ చంద్రశేఖర్, మార్కెట్ వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, అక్కరవేణి పోచయ్య, పులి సంతోష్, రావుల నర్సయ్య, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, పర్వ సంతోష్, కర్రావుల శంకర్, గూడెల్లి శ్రీకాంత్, పులి రమేష్, మిట్టపల్లి చెన్నారెడ్డి, శానగొండ శరత్, బొనగం రమేష్, బోయిని ప్రశాంత్, కొంకటి రాములు, రాసూరి మల్లికార్జున్, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, పలు గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సతిసమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



**హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు పరిశీలన హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను జిల్లా కలెక్టర్ హైమవతి ఇతర ముఖ్య నేతలు, అధికారుల తోకలసి పరిశీలించారు. గంగమ్మ కి పూలు చల్లి పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో ఆనాడు కాకతీయులు నిర్మించిన గొలుసుకట్టు చెరువుల్లో బాగంగా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నిర్మించారన్నారు. మంచి వర్షాలు పడడంతో ఎల్లమ్మ చెరువు మత్తడి దుంకేదుకు వరద నీరు వస్తుందన్నారు. ప్రజలంతా పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అన్ని చెరువులు కుంటలు నిండుతున్నాయన్నారు. రైతులు నీటిని వినియోగించుకుని వ్యవసాయాన్ని పెంచుకోవాలన్నారు. హుస్నాబాద్ లో ఎల్లమ్మ చెరువు టూరిజం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. డ్రింకింగ్ వాటర్ ,ఇరిగేషన్ పెంచుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఏఎంసి చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి పద్మ రవీందర్, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న లావణ్య సది, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, పెరుమాండ్ల నర్సాగౌడ్, మైదంశెట్టి వీరన్న, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ల

## సెప్టెంబర్ 16న బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు
కొంగరి వెంకట మావో.



చేర్యాల, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 16న బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శు క్రవారం రోజున చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభ ను జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ ప్రచార కార్యక్రమములో కొంగరి వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి తెలంగాణ ప్రజల విముక్తి కోసం నైజాం రజాకార్ల ,దొరల, జమీందారుల ఆగడాల ను ఎదిరించే క్రమంలో బైరాన్ పల్లి గ్రామస్తులు నాడు వీరోచితంగా పోరాడి ఆశువులు బాసి అమరులైన 96 మంది అమరవీరుల కు జోహార్లు అర్పించే కర్తవ్యం లో సిపిఎం పార్టీ కార్యకర్తలు ముందుండాలని నాడు ఆశువులు బాసిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో నేడు పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని, బైరాన్ పల్లి లో జరిగే ఈ సంస్మరన సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు హాజరవుతున్నారని చేర్యాల గాంధీ సెంటర్ నుండి బైరాన్ పల్లి వరకు బైక్ ర్యాలీ చేర్యాల పట్టణం, చేర్యాల మండలం, కొమురవెల్లి మండలం సిపిఎం కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల సభ్యులు వేల సంఖ్యలో పాల్గొని బైకు ర్యాలీనీ, బైరాన్ పల్లి సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, పార్టీ చుంచనకోట గ్రామ శాఖ కార్యదర్శి పందుగ యాదగిరి, బాలరాజు, యశ మైన నాగయ్య, వడ్లకొండ సత్తయ్య, గుడ్ల సదానందం, తరిగొప్పుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా...

- ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు సరికావు



**దుబ్బాక,ప్రతినిధి, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి):** దుబ్బాక ఎమ్మెల్యే పట్ల కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అక్బర్ పేట/ భూంపల్లి బి.ఆర్.ఎస్. మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ఉనికి కోసం ఎమ్మెల్యే పట్ల ఇష్టనురీతిగా మాట్లాడితే చూస్తూ సహించేది లేదని, ప్రజా క్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామన్నారు. గతంలో పలువురు శ్రావణ్ కుమార్ రెడ్డి, కొద్దిరోజులు శ్రీనివాస్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి వర్గంలో ఉండి నేడు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని ఇష్టానురీతిగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రైతులు తమకు యూరియా కోసం చెప్పులు, కట్టెలు, ఆధార్ కార్డులు లైన్లో పెట్టుకుని నాలుగు రోజులు నిద్ర లేకుండా క్యూ లైన్ లో నిలబడితే వారికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. రైతులకు మద్దతుగా ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతులకు యూరియా అందించాలని కోరడం జరిగిందని, దానికి వారు ధర్నా చేస్తురని మాట్లాడడం సరికాదన్నారు. రైతులు యూరియా కోసం రోడ్ల మీదకు వస్తలేరా, వారి ఉనికి కోసం ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకొని రైతులకు యూరియా అందించి మేలు చేయాలన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మీద మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నేరుగా రైతుల చేత శిక్ష అనుభవించే విధంగా తాము రైతులకు అండగా ఉంటామని, ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా అని హెచ్చరించారు.

## పత్తి కొనుగోలులో ఇబ్బందులు తలెత్తరాదు

-జిల్లా కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట, సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి ):** జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె. హైమావతి అధికారులు, పత్తి మిల్లుల యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల నుండి వచ్చే ఏడాది మార్చి వరకు పత్తి కొనుగోలు జరగనున్న నేపథ్యంలో రైతులకు సకాలంలో, ప్రభుత్వ నిర్దేశించిన ధరకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామాల వారీగా వరి, పత్తి, ఇతర పంటల భూ విస్తీర్ణం మరియు రైతుల వివరాలను ముందస్తుగా సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, అడిషనల్ డీసీపీ కుశాల్కర్, మార్కెటింగ్ డీఎం నాగరాజు, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సీసీఐ అధికారులు,పత్తి మిల్లుల ప్రొప్రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఇంటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు

అర్హులైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టాలి

ప్రభుత్వపరంగా లబ్ధిదారులకు అండగా ఉంటాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద ప్రజల ఇంటి కల నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ మండలం తోటపల్లి లో ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారులు గూళ్ళ లింగం లావణ్య ల నూతన గృహ ప్రవేశం సందర్భంగా పూజ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇళ్లు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. మొదటి దశలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లు పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. చాలా చోట్ల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇల్లు కట్టి చూడు పెళ్ళి చేసి చూడు అంటారని ప్రజాపాలన ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయాలని కోరారు. ఇల్లు ఒక కల ప్రభుత్వం ఇస్తున్న సహకారంతో త్వరగా నిర్మాణం చేసుకోవాలి రాష్ట్రంలో మహిళలకు ఉచిత పశు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు పంపిణీ తోపాటు పలు సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో వన మహోత్సవం మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో నూతనంగా ఏర్పడిన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ లో మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులతో ముచ్చటించి శు హుస్నాబాద్ ఇంజనీరింగ్ కాలేజీలో చేరడంతో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ మొదటి సంవత్సరం లోనే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం అన్నారు. క్లాస్ రూమ్స్, లాబ్స్, హాస్టల్ ఫెసిలిటీస్ అన్ని ఉన్నాయన్నారు. ఇంకా ఏ సమస్య ఉన్న విసి గారి దృష్టికి తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. త్వరలో మీ అందరిని మా క్యాంప్ ఆఫీసుకి బోజనానికి పిలుస్త అందరూ రావాలన్నారు. హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కాలేజీ రావడానికి చాలా కృషి ఉందని 30 ఎకరాల్లో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ సొంత భవనాలు నిర్మిస్తాం ముఖ్యమంత్రిని తీసుకొచ్చి భవనాలకు శంకుస్థాపన చేసుకుంటాం అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని బాగా చదవాలన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ,పాలిటెక్నిక్ కాలేజీ సమస్యలు ఏమున్నా పరిష్కారం చేస్తాం అన్నారు. పక్కనున్న ఖాళీ స్థలం లో ఆడుకోవడానికి ఉండేలా సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం అన్నారు. గతంలో ప్రభుత్వ భూములువ్వడానికి ఉండేది ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వగలిగేది విద్యా మాత్రమే అన్నారు. విద్యకు ప్రభుత్వం తరుపున అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం మా ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రతి క్షణం ఏం నేర్చుకుంటున్నాను అని శోధిస్తూ ఉండాలని జీవితంలో లక్ష్య సాధనకు ముందుకు పోవాలన్నారు. ఇంజనీరింగ్ కాలేజీ మాదిరి పాలిటెక్నిక్ కాలేజీకి హాస్టల్ సౌకర్యం కల్పిస్తాం అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ కి మంచి సీసీ రోడ్డు వేశాం రవాణా సౌకర్యం కల్పించాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హైమవతి,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఆర్డీవో రామ్మూర్తి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “పోరాట స్మృతి చిహ్నాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి

సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్

సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు




**మద్దూరు/దుల్మిట్ట సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**సాయుధ పోరాట స్మృతి చిహ్నాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, తెలంగాణ రైతంగ సాయుధ పోరాట చరిత్రని బిజెపి పార్టీ వక్రీకరిస్తుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మద్దూరు మండలంలోని వీర బైరాన్ పల్లి గ్రామంలో 118 మంది అమరవీరులైన బురుజు, స్తూపం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బురుజు వద్ద ఏర్పాటుచేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈసభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు మంద పవన్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 11న ప్రారంభమైన వార్షికోత్సవాలు 17 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీర బైరాన్ పల్లి లాంటి పోరాట ఘట్టాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసేంతవరకు సిపిఐ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. నేడు కొత్తగా బిజెపి ఆర్ఎస్ఎస్ హిందూ ముస్లింల మధ్య కొట్లాటగా చిత్రీకరిస్తూ ఏ చరిత్ర లేని బిజెపి సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తుందని మండిపడ్డారు. గుండ్రంపల్లి, బైరాన్ పల్లి, కూటిగల్ లాంటి ఖిల్లాలను గుర్తిస్తూ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. నాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాతి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి 4500 మంది కమ్యూనిస్టులు రక్త తర్పణం చేసి 10 లక్షలు ఎకరాలు భూములను పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐ పార్టీకి దక్కిందని వారన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, యెడల వనేశ్, కిష్టపురం లక్ష్మణ్, కొమ్ముల భాస్కర్, జెరిపోతుల జనార్ధన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, సంగెం మధు, రామగళ్ల నరేష్, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, కర్నాల చంద్రం, పిట్ల మల్లేశం, బేక్కంటి సంపత్, వేల్పుల ప్రసన్నకుమార్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి సుధాకర్, నంగి సత్తయ్య, మాడిశెట్టి శ్రీధర్, కడుదూరి పుల్లారెడ్డి, మనెపల్లి కిష్టయ్య, ఎండి.యాసీన్, బూర సీతారాములు, చేర్యాల స్వామి దాసు, బింగి పోచయ్య, ఆత్మకూరి హరికృష్ణ, పాకనాటి పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు.!

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడు తూ. పోలీసు శాఖ తరపున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని, డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిటెక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేఖా అగర్వాల్ హత్య కేసులో నిందితుల కోసం గాలింపు

**మేడ్చల్ :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ని స్వాన్ లేక్ అపార్ట్మెంట్లోని 13వ అంతస్తులు జరిగిన రేణు అగర్వాల్ హత్య కేసు కు సంబంధించి దర్యాప్తు చేపట్టినట్లు బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ వెల్లడించా రు. ఇంట్లో పని చేయడానికి వచ్చిన వ్యక్తి ఈ హత్యకు పాల్పడి ఉంటాడని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని అన్నారు. మహిళను కత్తితో పొడవడమే కాకుండా గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించామని మీడియాకు వెల్లడించారు. ఈ అపార్ట్మెంట్లో భార్యాభర్త తో పాటు కుమారుడితో కలిసి ఉన్నట్లు తెలిసింది. రోజులానే ఈరోజు కూడా భర్త, కుమారుడు వ్యాపారం నిమిత్తం బయటకి వెళ్ళగా మధ్యలో రేణు అగర్వాల్ కు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో విధులు ముగించుకొని ఇంటికి త్వరగా వచ్చి చూడగా తాళం ఉండడంతో ప్లంబర్ సహాయంతో బాల్కనీ నుండి దిగి రాగా రక్తపు మడుగుల్లో పడి ఉన్న మహిళను చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారని ఘటన పైన దర్యాప్తు చేపట్టామని అన్నారు. అనుమానితులుగా ఉన్న ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని వెల్లడించారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

### గుగ్లోత్ రాములు నాయక్

**కొమురం భీం ఆసిఫాబాద్ :** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న ఐటిడిఏ ప్రాంతాల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు రోజువారీ వేతన ఉద్యోగులు ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు దిగారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగ్లోత్ రాములు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “వెన్నుదన్నులా పని చేస్తున్న కార్మికుల వేతన పరిస్థితులు దయనీయంగా ఉన్నాయి. పదే పదే భరోసాలు ఇచ్చిన ప్రభుత్వానికి గట్టి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది” అన్నారు.సమ్మె వల్ల ఏర్పడుతున్న సమస్యలు పాఠశాలలు, వసతిగృహాల్లో ఆహార ఏర్పాట్లు స్తంభించాయి వంట, వడ్డన వంటి పనుల కోసం పని చేయగల కార్మికులు లేరు. ఉపాధ్యాయులు బోధించడానికి నియమితులు? వంట చేయడానికి కాదు.